ప్రయత్నించారు. అలాంటి వారు ఈ దేశంలో ఎంతో మంది ఉన్నారు. వారందరినీ స్మరించుకుంటూ వారి వ్యక్తిగత జీవితం, సామాజిక జీవితం, సాహిత్య కృషిని తెలుసుకొని నేటి బహుజనులంతా ఆత్మగౌరవాన్ని ప్రకటించుకోవడానికి ఈ సదస్సు ఉపయోగపడుతుందనడంలో అతిశయోక్తిలేదు. అలా బహుజనుల కోసం, బహుజన సోయితో కృషి చేసిన ఏ మహనీయుని మీదనైనా పత్ర సమర్పణ చేయవచ్చు. సంగెం లక్ష్మీబాయమ్మ, భాగ్యరెడ్డి వర్మ, దున్న ఇద్దాసు, పోతం జానకమ్మ, కృష్ణస్వామి ముదిరాజ్, గుంటుక నరసయ్య పంతులు, సి. వి. సుబ్బన్న శతావధాని, డోకూరి బాలబ్రహ్మచారి, బొమ్మ హేమాదేవి, దార్ల సుందరమ్మ, దేవరపల్లి మస్తాన్‌రావు, పెండెం వాసుదేవ్, నరహరి గోపాలకృష్ణమశెట్టి, పరవస్తు చిన్నయసూరి మొదలైనవారు.

## సదస్సు నిర్వహణ కమిటి

ముఖ్య నిర్వాహకులు

డా. ఎ. శ్రీనివాస్‌రెడ్డి - ప్రధానాచార్యులు

సదస్సు సంచాలకులు

డా. వెల్దండి శ్రీధర్ - తెలుగుశాఖాధ్యక్షులు

సలహా మండలి

డా. ఎస్. రమేశ్‌బాబు - వైస్ ప్రిన్సిపాల్

శ్రీ ఎస్. గణపతిరావు - చరిత్రశాఖాధ్యక్షులు

## కార్యనిర్వాహక కమిటి

శ్రీ ఎం. బాలరాజు, రసాయనశాస్త్రశాఖాధ్యక్షులు

శ్రీ ఎల్. ప్రవీణ్‌కుమార్, గణితశాస్త్రశాఖాధ్యక్షులు

లెఫ్టినెంట్ ఎం. భవాని, భౌతికశాస్త్రశాఖాధ్యక్షులు

జి. విజయభాస్కర్‌రెడ్డి, వృక్షశాస్త్రశాఖాధ్యక్షులు

వై. రామచంద్రం, అర్థశాస్త్రశాఖాధ్యక్షులు

డా. సిహెచ్. రాజారావు, ఫిజికల్ డైరెక్టర్

డా. టి. కవిత, ప్రభుత్వపాలనాశాస్త్ర అధ్యాపకులు

డా. పెద్దిరాజు, రాజనీతిశాస్త్ర అధ్యాపకులు

వి. మార్కండేయ, వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు

జె. లక్ష్మీనర్సయ్య, వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు

ఎస్. రాజు, తెలుగు అధ్యాపకులు

ఎం. దేవదాసు, తెలుగు అధ్యాపకులు

బి. సాయికృష్ణ, తెలుగు అధ్యాపకులు

సంగి నరేష్, తెలుగు అధ్యాపకులు

సిహెచ్. శివశంకర్, కంప్యూటర్ సైన్స్

ఎడ్ల బాబు, ఆంగ్ల అధ్యాపకులు

ఎ. నవీన్, అర్థశాస్త్ర అధ్యాపకులు

బి. చంద్రునాయక్, అర్థశాస్త్ర అధ్యాపకులు

నాజియా, వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు

మఠం సింధూజ, వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు

ఎన్. శ్రీధర్, వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు

టి. లావణ్య, సూక్ష్మజీవశాస్త్ర అధ్యాపకులు

బి. ఓం ప్రకాష్, సీనియర్ అసిస్టెంట్

మహ్మద్ అబ్దుల్ జబ్బార్, మెంటార్ టిఎస్‌కెసి

## సభ్యత్వ నమోదు

పరిశోధక విద్యార్థులకు: 300/-

పత్రసమర్పకులకు: 600/-

ISBNతో ఎంపిక చేసిన పత్రాలు మాత్రమే పుస్తక రూపంలో వెలువడుతాయి.

**గమనిక:** పత్రసమర్పకులు తమ వ్యాసాలను పేజీమేకర్ అను - 7 ప్రియాంక ఫాంట్‌లో లేదా యూనికోడ్‌లో డిటిపి చేసి 10 పేజీలకు మించని పత్రాలను 7 నవంబర్ 2022 లోపు bahujana22@gmail.com కు ఈ మెయిల్ చేయగలరు.

## సంప్రదించవలసిన సెల్ నెంబర్లు:

డా. ఎ. శ్రీనివాస్ రెడ్డి
ముఖ్యకార్య నిర్వాహకులు: 9440379380

డా. వెల్దండి శ్రీధర్
సదస్సు సంచాలకులు: 9866977741

# ఆహ్వానము

తెలుగు అధ్యయనశాఖ

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల - గజ్వేల్

జిల్లా. సిద్దిపేట, తెలంగాణ రాష్ట్రం

కళాశాల సిల్వర్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా

తెలంగాణ భాషా మరియు సాంస్కృతిక శాఖ & రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ (RUSA)

సౌజన్యంతో

# బహుజన స్ఫూర్తి ప్రదాతలు

# Bahujan Inspirational Personalities

రెండు రోజుల

**జాతీయ సదస్సు**

తేదీలు:

17 నవంబర్ 2022 &

18 నవంబర్ 2022

## గజ్వేల్ పట్టణం గురించి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుగారు తెలంగాణ అసెంబ్లీకి ప్రాతినిథ్యం వహిస్తున్న గజ్వేల్ సిద్ధిపేట జిల్లాలోనే రెండవ అతిపెద్ద పట్టణం. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు కేవలం 60 కి. మీ దూరంలో రాజీవ్ రహదారికి పక్కనే ఉన్నది. గజ్వేల్ పట్టణం ఇప్పుడు అన్ని మౌలిక వసతులతో దినదినాభివృద్ధి చెందుతోంది. చదువుల తల్లి సరస్వతీ క్షేత్రమైన ప్రసిద్ధ 'వర్గల్ దేవాలయం' గజ్వేల్‌కు 9 కి.మీల దూరంలో ఉన్నది. మరో ప్రసిద్ధ దేవాలయమైన 'నృసింహక్షేత్రం' నాచగిరి 8 కి.మీల దూరంలో ఉన్నది. మర్కుక్ పాండురంగ ఆశ్రమం 19 కి.మీల దూరంలో ఉన్నది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన మల్లన్నసాగర్ ప్రాజెక్టు 15 కి.మీల దూరంలో ఉన్నది. గజ్వేల్ పట్టణానికి కేవలం 5 కి.మీల దూరంలో ప్రకృతి వనం ఉన్నది. గౌరవ ముఖ్యమంత్రిగారి మానస పుత్రిక అనదగిన 'కె.జి. నుండి పి.జి. ఉచిత విద్యా పథకం'లో భాగంగా గజ్వేల్ పట్టణంలో విద్యార్థుల సౌకర్యార్థం ప్రత్యేకంగా 'ఎడ్యుకేషన్ హబ్' ఏర్పాటయింది. ఇందులో విశాలమైన, ఆధునిక వసతులతో కూడిన తరగతి గదులు, సౌకర్యవంతమైన వసతి గృహాలు విశ్వవిద్యాలయ స్థాయిలో నిర్మితమైయ్యాయి. ఆదర్శపాఠశాల, పాలిటెక్నిక్, జవహర్ నవోదయ విద్యాలయాలు ఇక్కడికి అతి సమీపంలో ఉన్నాయి. ఇలా విద్యాపరంగా అన్ని వసతులతో మున్ముందుకు సాగుతోంది గజ్వేల్ పట్టణం.

## కళాశాల గురించి

1997లో ప్రారంభించబడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గజ్వేల్ నియెజకవర్గ గ్రామీణ విద్యార్థినీ, విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యనందిస్తూ రెండు సార్లు NAAC 'B' గ్రేడ్ సాధించింది. 2021లో NAAC మూడో సైకిల్‌లో భాగంగా B+ గ్రేడ్ సాధించింది. 35 మంది బోధన, బోధనేతర సిబ్బంది 600 పైగా విద్యార్థులతో 13 కోర్సులలో యు. జి. విద్యను, 03 కోర్సులలో పి.జి విద్య నందిస్తోంది. బోధనా సిబ్బందిలో ఆరుగురు డాక్టరేట్ కలిగియుండగా, మరో నలుగురు అధ్యాపకులు ప్రస్తుతం ప్రతిష్టాత్మకమైన వివిధ విశ్వవిద్యాలయాలలో పిహెచ్. డి. చేస్తున్నారు. కళాశాలలో ముగ్గురు అధ్యాపకులు యుజిసి మైనర్ రీసెర్చ్ ప్రాజెక్టులను పూర్తిచేశారు. ఇటీవల కళాశాల విద్య కమీషనర్ వారు నిర్వహించిన 'జిజ్ఞాస' స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టులలో భాగంగా కళాశాల విద్యార్థులు భౌతికశాస్త్ర విభాగంలో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతిని గెల్చుకున్నారు. ఇప్పటిదాకా కళాశాల నుండి మొత్తం 04 ప్రాజెక్టులు 'జిజ్ఞాస' రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతులను గెల్చుకున్నాయి.

## తెలుగు విభాగం

తెలుగు విభాగం కళాశాలలో నిరంతరం సాహితీ మరియు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహిస్తోంది. డా. ఎల్.ఎన్. ఆచార్య, డా. ఉమాశశి, డా. పి. ఎస్. మల్లేశం, డా. సంగి రమేశ్, డా. రమేశ్‌బాబు, డా. హరినాథ్‌శర్మ, శ్రీ ఎ. బాలస్వామి వంటి లబ్ధ ప్రతిష్టులైన అధ్యాపకులు మా తెలుగు విభాగంలో పనిచేశారు. 2015-16 విద్యా సంవత్సరం నుండి పి.జి. తెలుగు ప్రారంభమైంది. విద్యార్థులలో తెలుగు భాష పట్ల మక్కువను, సృజనాత్మకతను పెంపొందించుటకు కళాశాలలో వివిధ జాతీయ సదస్సులు నిర్వహించడంతో పాటు తెలుగు భాషా నిపుణులను, సాహితీవేత్తలను తరుచుగా కళాశాలకు ఆహ్వానించి అతిథి ఉపన్యాసాలను నిర్వహించడం, తెలుగు సాహితీవేత్తల జయంతులను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగానే కళాశాల సిల్వర్‌జూబ్లీ (1997-2022) ఉత్సవాల సందర్భంగా ఈ జాతీయ సదస్సును తెలుగు అధ్యయనశాఖ చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నది.

## సదస్సు ఉద్దేశం

భారతదేశం కులపునాదుల మీద నిర్మితమై ఉంది. ఈ దేశంలో అత్యధిక శాతం బహుజనులే ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో చదువుకునే వారు కూడా 85 శాతం బహుజనుల పిల్లలే. వీరంతా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన గత 75 ఏళ్లుగా ప్రతి ఐదు సంవత్సరాల కొకసారి లైన్‌లో నిలబడి ఓటు వేసే పరికరాలుగా ఉపయోగపడు తున్నారు తప్ప సామాజిక చైతన్యాన్ని తగినంత పొందలేక పోయారు. పుట్టుకతో అందరూ సమానమే అయినా కొన్ని వర్గాల వాళ్ళు మాత్రమే ఇప్పటిదాకా ఈ దేశంలో చైతన్యాన్ని పొందుతూ ముందుకు సాగుతున్నారు. వారి మార్గాన్నే గుడ్డిగా బహుజనులంతా అనుసరిస్తున్నారు. బహుజనులు దాదాపు రెండు వందల కులాలుగా విభజితమై వివిధ చేతివృత్తిదారులుగా, ఉత్పత్తి కులాలుగా మిగిలిపోయారు. 'Political power is the master key' అన్న డా. బి.ఆర్. అంబేద్కర్ మాటలను అనుసరించి బహుజనులను చైతన్యపరిచి సాంస్కృతిక పునరుజ్జీవనానికి తోడ్పడడమే ఈ సదుస్సు ఉద్దేశం. దీనిలో భాగంగా మన ముందు తరాల బహుజన సాహిత్యకారులు చేసిన కృషి, అందించిన సాంస్కృతిక వికాస స్ఫూర్తిని ఇప్పటి తరాలకు చేరవేయడం మరో లక్ష్యం.

## బహుజన స్ఫూర్తి ప్రదాతలు

బహుజనుల జీవితాల్లో వెలుగు నింపడానికి కృషి చేసిన మహనీయులను ఇప్పటి తరాలకు పరిచయం చేయడం, వారు చూపిన మార్గంలో నేటి తరాలు నడిచేలా చేయడం ఇప్పుడు మన ముందున్న లక్ష్యం. స్వాతంత్ర్యం కన్నా ముందు నుంచి కూడా ఈ దేశంలో ఎంతో మంది బహుజనుల చైతన్యం కోసం ఎంతో సేవ చేశారు. పత్రికల స్థాపన ద్వారా, సామాజిక ఉద్యమాల ద్వారా, పుస్తక ప్రచురణల ద్వారా, పుస్తక రచనల ద్వారా అనేక దారుల్లో ఎవరి శైలిలో వారు బహుజనుల్లో కదలిక తేవడానికి